# కల

శ్రీ కర్రా సంజీవరావు

అక్కడో పెద్ద బోర్డుఉంది "Paris of the East" అని. ఏమిటో, ఈబోర్డు మాకు తెలిసిందిగాదు. కాఫీ క్లబ్బు, మంగలి షాపో, ఏమిటో అనుకొని లోపలికి వెళ్ళేము. అదో పెద్దతోట. కొన్ని చెలువులు, అక్కడక్కడ రకరకాల జంతువులు, అబ్బ, అదో స్వర్గంలా ఉంది.

అక్కడే "ఆంధ్రా కాఫీ క్లబ్బు" అని ఇంగ్లీషులో వ్రాసిన ఒకబోర్డు ఉంది. లోపలికి వెళ్లితే అంతా హిందూస్థానివాళ్ళలా ఉన్నారు. మేము వెళ్లి ఇంగ్లీషు మాట్లాడాము. వాళ్ళు, హిందీని మాట్లాడమన్నారు. అందులో ఒకడు "ఆఫ్ మద్రాసీ హై" అన్నాడు.

"అవును .మీకు తెలుగురాదూ?" అన్నాను.

"వచ్చును గాని మాలోమాకు కూడా హిందీ అలవాటయిపోయింది. తెలుగు మరచి పోయాం" అన్నారు.

మరి ఆంధ్రా కాఫీక్లబ్బు అన్నారే"అదిగూడా, తీసిపారేస్తాం అదుండంనుంచే. ఎవ్వరూ రావడంలేదు. ఇక్కడి ఆంధ్రులుకూడా బొంబే హోటలుకు పోతున్నారు" అన్నాడు.

మేము వెళిపొచ్చాము.

*

అక్కడో గేటుమీద "సాగర్ స్టూడియో" అనుంది.

లోపలిపోయి షూటింగ్ చూద్దామనుకొన్నాం (మాలో, చాలామందికి సబితాదేవితో మాట్లాడుదామని ఉందిలెండి) గేటుకీపరు అడ్డేశాడు. అతడూ ఆంధ్రుడే! ఎట్లాగుమరి? ఆంధ్రుడేగదా అనుకొని ఒక రూపాయి చేతిలోపెట్టేము, లోపలికి వెళ్ళేము, అక్కడ మరో గేటు. అక్కడి గేటుకీపరు గూర్ఖావాడు. వాడుకూడా రూపాయికి లొంగుతా డనుకున్నాం, 100 రూపాయిలిచ్చినా లాభంలేకపోయింది. (మానేజర్ ఆర్డర్) ఉండాలన్నాడు, (ఫెర్మిషన్) సంపాదించి లోపలికి పోయాం.

మేము లోపలికి పోయేసరికి, ఒక తెలుగు ఫిల్ము షూట్ చేస్తున్నారు. ఇదేమిటి, బొంబాయిలో తెల్గు ఫిల్ము అని అడిగితే, ఇప్పుడు ఆంధ్రా ఫిల్ము కంపెనీల ఖర్మం ఇదే' అన్నారు కొందరు.

షూటింగ్ జరుగుతూంటే, వీరయ్య (ఆ ఫిల్ము హీరో) గెడ్డాంగీచుకుంటున్నాడు, కమల (నాయకి) మొఖానికి రంగులు పులుముకుంటూంది. ఆహా! ఆంధ్రుల (ఫర్సనాలిటీ) అక్కడ అందరూ పొగుడుతున్నారు. హిందీవాళ్లు, మన ఏక్టర్లతో తెగమాట్లాడి, విసుగెత్తించేస్తున్నారు.

అక్కడ సబితాదేవి, షూటింగు చూడ్డాని కొచ్చింది, ఆవిడ దర్శనభాగ్యం కలిగింది. ఇక మాట్లాడాలి. కాని ఆంధ్రులం, ఆపాటి ధైర్యమేమయినలేదు. మాలో ఒకడు తెగించి, మాట్లాడేడు, ఇంగ్లీషులో. వాడికప్పుడే కాళ్లూ చేతులూ, గజగజ వొణికిపోతున్నాయి.

"We are glad........." అని భయంగా అన్నాడు. ఆమె, పకాలున నవ్వింది "ఛీ! ఆంధ్రులు ఎంత అధోగతి స్థితిలో ఉన్నారు" అనుకున్నాను.

"ఓ! ఆంధ్రుడా! నిద్రమేలుకో" అన్నట్లు మా కుక్క "బౌ" మన్నాది.

త్రుళ్ళిపడి లేచాను.

అక్కడ సబితాదేవి లేదు, నా స్నేహితులూ లేరు. నేను, నామంచం, నా కుక్కానూ.


శక్తిమయి!

శక్తి ♦ పటుత్వం ♦ ఉత్సాహం ♦ ఇస్తుంది

అన్ని మందుల షాపుల్లో దొరుకుతుంది.

సూరజ్ ఫార్మసీ,

142, తిరువత్తియూరు హైరోడ్డు, చాకలపేట, మద్రాసు.